


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

కాకినాడ జిల్లాలోని అంబటి అయిల్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో ఏడుగురు కార్మికులు మృతి చెందిన వార్త కలచి వేసింది. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలి.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# అమరావతిపై ఇప్పుడేమంటావు జగన్?

### ప్రజలకు సంజాయిషీ ఇవ్వాలని చంద్రబాబు డిమాండ్

- రాజ్యాంగబద్ధంగానే అమరావతి ఎంపిక
- సంపద సృష్టి కేంద్రంపై విషం చిమ్మిన జగన్
- పన్ను చెల్లింపుదారుల డబ్బును దుర్వినియోగం చేశారు
- హైకోర్టు తీర్పుకూ వక్రభాష్యాలు
- మీడియా సమావేశంలో వైసీపీపై నిప్పులు చెరిగిన చంద్రబాబు



అమరావతిని విధ్వంసం చేసి, మూడు రాజధానుల పేరుతో ప్రజల్ని మోసం చేసిన జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు. పార్లమెంట్ ప్రమేయం లేకుండా మూడు రాజధానుల ఏర్పాటు సాధ్యం కాదని తెలిసీ సిఎం నాటకాలు ఆడారని గురువారం జరిగిన మీడియా సమావేశంలో చంద్రబాబు మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి రాజ్యాంగబద్ధంగానే ఏర్పాటైందని కేంద్రప్రభుత్వం, సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్ లో స్పష్టం చేసిందని చెప్పారు. కేంద్రప్రభుత్వం నియమించిన శివరామకృష్ణన్ కమిటీ నివేదికను పరిగణలోకి తీసుకునే అమరావతిని రాజధానిగా ప్రకటించినట్టు చెప్పారు. అప్పుడు రాజధానిగా సమర్థించిన జగన్ అమరావతి పై విషం చిమ్మారని చెప్పారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై వంటి రాజధాని నగరాల నుంచే అత్యధిక ఆదాయం లభిస్తున్నది అని చెప్పారు. అదే తరహాలో అమరావతిని ప్రజారాజధానిగా, సంపద సృష్టి కేంద్రంగా తీర్చిదిద్దాలని తానెంతో కృషి చేశానని, జగన్ దానిని నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి రాజధానిపై శాసనసభ సాక్షిగా జగన్ చెప్పిన మాటలు, తర్వాత అదే సభలో మూడురాజాధానుల గురించి చేసిన వ్యాఖ్యలు, పార్లమెంట్ లో వైసీపీ సభ్యుడు పెట్టిన ప్రయివేటు బిల్లు, కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటు కు సంబంధించి సుప్రీం కోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్ వంటి చర్యలు ఊసరవెల్లి సైతం సిగ్గు పడేవిధంగా వున్నాయని విమర్శించారు. ప్రజాజీవితం అంటే అంత చులకనయిందా జగన్ అని ప్రశ్నించారు. అమరావతిపై పార్లమెంట్ లో చేసిన చట్టాన్ని శాసనసభ ఏవిధంగా మారుస్తుంది అని హైకోర్టు

15లో

# సహకరిస్తే పాదయాత్ర, లేకుంటే దండయాత్రే

### - ప్రభుత్వానికి లోకేష్ హెచ్చరిక



- పోరాటాలకు పసుపుసైన్యం సిద్ధం
- మోటార్లకు మీటర్లు బిగిస్తే బద్ధలు కొట్టండి
- చంద్రబాబు రాగానే అంబేడ్కర్ రాజ్యాంగం అమలు
- జీడి నెల్లూరు లో అవినీతి ఫుల్, అభివృద్ధి నిల్

యువగళం పాదయాత్రకు పోలీసులు అడుగడుగునా ఆటంకాలు సృష్టించటంపై తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. యువగళంకు జగన్ సహకరిస్తే పాదయాత్ర జరుగుతుందని, లేకుంటే దండయాత్రే నని లోకేష్ హెచ్చరించారు. యువగళం పాదయాత్రలో భాగంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గం రాంగాపురం క్రాస్ వద్ద గురువారం సాయంత్రం జరిగిన భారీ బహిరంగ సభలో లోకేష్ ప్రసంగించారు. జనాన్ని చూస్తే జగన్ కు వణుకు పుడుతోంది, నాకైతే ఊపొస్తుంది అని లోకేష్ వ్యాఖ్యానించారు. పరదాలు అడ్డుపెట్టుకొని తిరిగే జగన్ తన పాదయాత్రకు అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. తాను మైక్ లో మాట్లాడకపోయినా డిఎస్పీ మైకు లాక్కెళ్లిపోయారన్నారు. 6గురు డిఎస్పీలు, 10మంది సిఐలు, 20మంది ఎస్సై లు తన పాదయాత్రను

15లో




నువ్వేమైనా ఆదానీ వేంటయ్యా ఎకరం స్థలం ఇవ్వడానికీ, ఫో..ఫో!

# ఏపి ప్రభుత్వానికి తిప్పలు తప్పవా?

### కేంద్రం వైఖరిపై రాజకీయ వర్గాల్లో చర్చ



ఆంధ్రప్రదేశ్ విషయంలో కేంద్రప్రభుత్వం సరైన సమయంలో సానుకూలంగా స్పందించింది. వివిధ అంశాలపై కేంద్రప్రభుత్వ వైఖరి కుండబద్దలు కొట్టినట్టు స్పష్టం చేసింది. దీంతో రాజకీయ వర్గాల్లో ఒక్కసారిగా అలజడి మొదలైంది. అమరావతి విషయంలో కేంద్రం చేసిన విస్పష్ట ప్రకటన అధికార పార్టీకి అశనిపాతమే. కేంద్రం వైఖరితో ఏపి లో అధికారపార్టీకి ఊపిరి సలపటం లేదు. అమరావతిపై సుప్రీం కోర్టులో కేంద్రం అఫిడవిట్ దాఖలు చేయటం, వివేకా హత్య కేసు దర్యాప్తు వేగవంతం కావటం, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై పార్లమెంట్ సాక్షిగా వాస్తవాలు వెల్లడికావటం, వంటి సంఘటనలు రాష్ట్ర ప్రభుత్వం పట్ల కేంద్రం వైఖరిని ప్రస్ఫుటం చేస్తోంది. తనను కస్టోడియల్ హింసకు గురిచేశారన్న రఘురామకృష్ణంరాజు ఫిర్యాదుపై కేంద్ర హెూం శాఖ స్పందించి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాయటం సైతం

4లో

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

గిరిజన ప్రాంతంలో నిరుద్యోగ శాతం అధికంగా పెరిగింది. గిరిజన పక్షపాతి అని గొప్పలు చెప్పుకునే జగన్ ప్రభుత్వం గిరిజన ప్రాంతాన్ని గాలికి వదిలేసింది. ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదు.

- కిడారి శ్రావణ్ కుమార్, మాజీ మంత్రి



# అస్వస్థతకు గురైన విద్యార్థినులకు మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి పరామర్శ



కొత్తవలస బిసి గర్ల్స్ హాస్టల్‌లో 25 మంది విద్యార్థినులకు మంగళవారం ఉదయం అల్పాహారంగా బెల్లం చిక్కి ,పులిహోర తిన్నారని, తరువాత ఫుడ్ పాయిజన్ జరిగి వాంతులు చేసుకోవడంతో కొందరు స్కూల్‌కు వెళ్తున్న మార్గ మధ్యలో తల తిరిగి సొమ్మసిల్లి పడిపోవడం జరిగిందనీ శృంగవరపుకోట మాజీ శాసనసభ్యులు ,నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి కోళ్ల లలిత కుమారి అన్నారు. కానీ మరల గురువారం కూడా కొందరు విద్యార్థులకు అస్వస్థతకు గురికావడం జరిగిందని, ఈ విషయము తెలుసు కొని ఆమె శృంగవరపుకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో చికిత్స పొందుతున్న విద్యార్థినిలను పరామర్శించి, నేరుగా వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్స్ ,విద్యార్థినిలను అడిగి తెలుసుకొన్నారు. అదేవిధంగా వీలైతే విద్యార్థినులకు మెరుగైన చికిత్స కోసం జిల్లా హాస్పిటల్‌కు తరలించాలని వైద్యులకు సూచించారు. ఈ మేరకు ఆమె మీడియాతో మాట్లాడుతూ ఇలాంటి అవాంఛమైన చర్యలు మళ్ళీ పునరావృతం కాకుండా ప్రభుత్వమును కలెక్టర్‌ను, ఎం.ఈ.ఓ. లకు కోరడం జరిగింది. అదేవిధంగా విద్యార్థినులకు పిల్లల తల్లిదండ్రులకు ఇప్పటికైనా సమాచారం ఇవ్వడం, మెరుగైన చికిత్స, ఆరోగ్యం కల్పించాలని వైద్యులను కోరడం జరిగింది. నాణ్యమైన ఆహారంగానీ, సకాలంలో పిల్లలకు పాఠ్యపుస్తకాలు గానీ వంటివి ఏవీ కూడా ఈ వైసీపీ ప్రభుత్వం ఇవ్వడం లేదని అన్నారు. ఈ కార్యక్రమములో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షుడు జి.ఎస్ నాయుడు, ఐటీడీపి రాష్ట్ర కార్యదర్శి చెక్క కిరణ్ కుమార్, నియోజకవర్గం ఐటీడీపి కార్యదర్శి అనకాపల్లి చెల్లయ్య, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు వాకాడ బాలు, తదితరులు పాల్గొన్నారు.

# డుంబ్రిగూడ మండలంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ' కార్యక్రమం

డుంబ్రిగూడ మండలం కురిడి పంచాయితీ కురిడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ మాజి సర్పంచ్ పెట్టెలి భీమన్న గారి ఆధ్వర్యంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అరకు నియోజకవర్గం ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు తూడుము సుబ్బారావు, అరకు లోయ మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు కామిడీ సుబ్బారావు మాజి ఎంపీపీ కొర్ర ధనేరావు అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి స్వామీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గొల్లోరి ప్రసాద్ యూత్ అధ్యక్షుడు కినుబుడ్డి సురేష ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్ర నాగరాజు అరకు వ్యాలీ మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి బాబురావు మాజి ఎంపీటీసీ కిలో సాయిరాం అరకు పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షుడు కూడ భూషణ్ రావు అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ కొర్ర నర్సు,హుకుంపేట మాజీ జెడ్పిటిసి సాగర సుబ్బారావు టీడీపీ యువ నాయకులు కిల్లో శ్యామ్,గుజ్జెలి బొంజోబాబు,మాజీ బ్యాంక్ చైర్మన్ కామిడీ భాస్కరరావు అడ్డకట్ల సుబ్బారావు,అరకు అసెంబ్లీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రమేష్,స్వామి,రాజు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆంధ్రాని అప్పుల రాష్ట్రంగా మార్చిన జగన్

అప్పుల రాష్ట్రముగా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే మొదటి వరుసలో వుండే విధంగా చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని శృంగవరపుకోట నియోజకవర్గం ఇంచార్జ్ , మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి అన్నారు. శృంగవరపుకోట మండలం, శృంగవరపుకోట గ్రామంలో శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు ఆధ్వర్యంలో మొండి వీధి, నూకాలమ్మ గుడి ఏరియా , మోపాడ వీధిలలో శృంగవరపుకోట నియోజకవర్గం ఇంచార్జ్ , మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమం పేరు చెప్పి ప్రభుత్వం ప్రజలను దోచుకొని, రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా దేశంలోనే మొదటి వరుసలో వుండే చేసినా సీఎం జగన్ రెడ్డి చేతకానితనం వల్లే రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు తెచ్చుకుంటారనీ అన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలు, విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ మోతలతో సామాన్య పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ రైతులకు ధాన్యం కొనుగోలు సకాలంలో చేయడం లేదని, గిట్టుబాటు ధరలు కూడా ఇవ్వడం లేదని చెప్పడము జరిగింది. ఈ ప్రచారంలో ఇదేం ఖర్మ ఫోరమ్ ను ఇంటింటా ప్రచారం చేస్తూ, నింపిన తర్వాత మిస్ కాకుండా ఒక మిస్డ్ కాల్ సర్వీస్ 091-92612 92612 ఫోన్ నెంబర్ ఏర్పాటు చేశారని, ఒక మిస్డ్ కాల్ చేయిస్తే మీ సమస్య పార్టీ అధిష్టానానికి వెళ్లినట్టుగా తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు, కే.మల్లేశ్వరరావు, జి అరుణ, వై. అక్కునాయుడు, ఆర్.రమణ, ఎం.చిన్ని కృష్ణ, జి.లక్ష్మి, జి.బంగారు నాయుడు, అల్లూరి సత్తిబాబు రాజు, వసంత సత్యారావు, సరిపల్లి రామక్రిష్ణ, ఎస్.సురేష్, వాకాడ బాలు, రవీంద్ర, చెక్కా కిరణ్ కుమార్, వేమలి అప్పారావు, రోగలి పైడిరాజు, వల్లయ్య, టీడీపీ రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), రాష్ట్ర అయ్యరక సమితి కన్వీనర్ బంగారు రమేష్, టీడీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, యువత, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



పార్వతిపురం నియోజకవర్గంలో టిడిపి పార్టీ కార్యాలయంలో సమన్వయ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా, నియోజకవర్గ పరిశీలకులు బోయిన గోవిందరాజులు మాజీ ఎమ్మెల్సీ జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవి ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్సు, మండలం పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు,మండలం పార్టీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం టిడిపి సర్వ సభ్య సమావేశం

ఉమ్మడి జిల్లా శ్రీకాకుళం టిడిపి సర్వసభ్య సమావేశం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్ అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జులు గొండు శిరీష, గుండ లక్ష్మీదేవి బగ్గు రమణమూర్తి, కలమట వెంకటరమణ, నిమ్మక జయకృష్ణ, కిమిడి రామ్ మల్లిక నాయుడు రాష్ట్ర కమిటీ సభ్యులు రాష్ట్ర బీసీ సాధకారిత సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పరిచయ కార్యక్రమం జరిగింది.

# బీరపాడులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం


బీరపాడు పంచాయతీ లాడ గ్రామం శ్రీరంగపాడు ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమానికి హాజరైనటువంటిప కురుపాంనియోజకవర్గ ఇన్చార్జి తోయిక జగదీశ్వరిగారు గ్రామ పెద్దలు ఎక్స్ సర్పంచ్ తిమ్మక క్లస్టర్ ఇంచార్జ్ కిల్లర్ దాస్,సుందర్ రావు రమేష్,భారతి, భాస్కర్ రావు,రామారావు,వెంకట్రావు, లావరాజు, తదితర టిడిపి నాయకులు హాజరయ్యారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

టెలిగ్రామ్ వినియోగదారులను ఆకర్షించడానికి వాట్సాప్ కంటే ఆకర్షణీయమైన ఫీచర్లను అందిస్తోంది. మెసేజ్ పంపిన తర్వాత కూడా ఎడిట్ చేసుకునే ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది.

# టెక్ వరల్డ్‌లో చాట్‌బోట్ వేడి..

## చాట్‌జీపీటీకి పోటీగా గూగుల్ బార్డ్



మైక్రోసాఫ్ట్ రూపొందించిన 'చాట్‌జీపీటీ' సంచలనం సృష్టిస్తున్న వేళ సెర్చింజన్ దిగ్గజం గూగుల్ కూడా మరో చాట్‌బోట్‌ను తీసుకొచ్చింది. 'బార్డ్' పేరుతో గూగుల్ కూడా సరికొత్త చాట్‌బోట్‌ను రూపొందించింది. ఈ విషయాన్ని గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ ఒక బ్లాగ్ పోస్ట్ ద్వారా వెల్లడించారు. ప్రస్తుతం మైక్రోసాఫ్ట్ సంస్థ రూపొందించిన 'చాట్‌జీపీటీ' ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ద్వారా పని చేసే 'చాట్‌జీపీటీ'ని శాన్‌ఫ్రాన్సిస్కోకు చెందిన 'ఓపెన్‌ఏఐ' అనే సంస్థ రూపొందించింది. దీనిలో మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు పెట్టింది. దీన్ని ఇంకా అభివృద్ధి చేయడానికి మరిన్ని బిలియన్ డాలర్లు కేటాయిస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ ఇటీవలే ప్రకటించింది. యూజర్లు అడిగిన సమాచారాన్ని 'చాట్‌జీపీటీ' కచ్చితత్వంతో అందిస్తోంది. వ్యాసాలు, కవితలు, ప్రోగ్రామింగ్ కోడ్ వంటి వాటిని కావాల్సినట్టుగా అందిస్తోంది. ఇప్పటికే యూజర్లను ఇది విపరీతంగా ఆకర్షిస్తోంది. 'చాట్‌జీపీటీ'ని మైక్రోసాఫ్ట్ టీమ్స్, ఎంఎస్ ఆఫీస్, బింగ్ సెర్చింజన్‌తో జత చేసేందుకు కూడా ప్రయత్నిస్తోంది. గూగుల్ అందించే సమాచారాన్ని 'చాట్‌జీపీటీ' మరింత స్పష్టంగా, కచ్చితత్వంతో 'చాట్‌జీపీటీ' అందిస్తుంది. దీంతో గూగుల్ అప్రమత్తమైంది. ఈ సంస్థ కూడా పోటీగా 'బార్డ్' పేరుతో ఇలాంటి చాట్‌బోట్‌నే తీసుకొచ్చింది. దీనికి సంబంధించిన వివరాల్ని సుందర్ పిచాయ్ వెల్లడించారు. ప్రస్తుతం 'బార్డ్'ను ప్రయోగాత్మకంగా కొందరు యూజర్లకు మాత్రమే అందుబాటులోకి తెచ్చినట్లు, ఈ ఏడాదిలోనే అందరికీ అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన తెలిపారు. 'బార్డ్' లామ్డా (లాంగ్వేజ్ మోడల్ ఫర్ డైలాగ్ అప్లికేషన్స్ సిస్టమ్) ఆధారంగా పని చేస్తుంది. ఇది గూగుల్ సంస్థకు చెందిన లాంగ్వేజ్ మోడల్ ఫర్ డైలాగ్ అప్లికేషన్స్ సిస్టమ్. కష్టమైన అంతరిక్ష ఆవిష్కరణల్ని కూడా చిన్న పిల్లలకు అర్థమయ్యేంత సులభంగా 'బార్డ్' అందించగలుగుతుంది. 2030కల్లా చాట్‌బోట్ సేవలకు దాదాపు 4 బిలియన్ డాలర్ల మార్కెట్ ఉంటుందని టెక్ సంస్థలు భావిస్తున్నాయి. అందుకే ఈ టెక్నాలజీపై అనేక సంస్థలు ఇప్పుడు ప్రయోగాలు చేస్తున్నాయి.

టెక్ న్యూస్

### వాట్సాప్‌లో మూడు కొత్త ఫీచర్లు.. అవేమిటంటే..

వాట్సాప్ మరో మూడు ఫీచర్లు అందుబాటులోకి తేనున్నది. యూజర్లు ఒకేసారి 100 మీడియా ఫైల్స్ షేర్ చేసే వెసులుబాటు ఉంటుంది. ఒరిజినల్ క్వాలిటీతో ఇమేజీలు షేరింగ్ చేసుకోవడంతోపాటు క్యూఆర్ కోడ్ ఉపయోగించి చాట్ హిస్టరీ ఇతరులకు బదిలీ చేసే అవకాశం తీసుకొస్తున్నది. తాజా అప్‌డేట్ ప్రకారం ఒరిజినల్ క్వాలిటీతో హై రిజల్యూషన్ ఫోటోలు షేర్ చేయొచ్చు. వీడియో రికార్డింగ్ కోసం రికార్డింగ్ బటన్ మీద క్లిక్ చేస్తే చాలు. ఇక నుంచి గూగుల్ డ్రైవ్ వాడకుండానే న్యూ ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా చాట్ హిస్టరీ ట్రాన్స్ ఫర్ చేయొచ్చు. అయితే, ఎప్పుడు ఈ ఫీచర్ అందుబాటులోకి తీసుకొస్తున్నమన్న సంగతి వాట్సాప్ వెల్లడించలేదు.

## గాడ్జెట్స్



**వివో ఎక్స్ 90 సిరీస్ :** ఎక్స్ 90, ఎక్స్ 90 ప్రో, ఎక్స్ 90 ప్రో+ పేరుతో మూడు వేరియంట్లలో ఈ ఫోన్‌ను తీసుకొస్తుంది. ఇందులో స్నాప్‌డ్రాగన్ 8 జనరేషన్ 2, మీడియాటెక్ డైమెన్సిటీ 9200 ప్రాసెసర్లను ఉపయోగిస్తున్నారు.



**హానర్ మ్యాజిక్ 5 ప్రో :** జనవరి 26న ఈ ఫోన్‌ను భారత మార్కెట్లోకి విడుదల చేయనున్నారు. 120 హెర్జ్ రిఫ్రెష్ రేట్‌తో 6.8 అంగుళాల అమోలెడ్ డిస్‌ప్లే ఇస్తున్నారు. మీడియాటెక్ డైమెన్సిటీ 9000 ప్రాసెసర్ ఉపయోగించారు. 45 వాట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 5,160 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది.

**వన్‌ప్లస్ 11 :** ప్రపంచవ్యాప్తంగా వన్‌ప్లస్ 11 ఫోన్‌ను జనవరి 4న విడుదల చేయనున్నారు. ఫిబ్రవరి 7న భారత మార్కెట్లోకి తీసుకురానున్నారు. ఈ ఫోన్‌లో స్నాప్‌డ్రాగన్ 8 జెన్ 2 ప్రాసెసర్‌ను ఉపయోగించారు.



**రియల్‌మీ జీటీ** నియో 5 రెండు వేరియంట్లలో రియల్‌మీ జీటీ నియో 5 ఫోన్‌ను విడుదలకానుంది. రియల్‌మీ జీటీ నియో 5, జీటీ నియో 5 ప్రో. ఈ ఫోన్లో స్నాప్‌డ్రాగన్ 8+ జెన్ 1 ప్రాసెసర్ ఉపయోగించారు. రియల్‌మీ జీటీ నియో 5 మోడల్‌లో 5,000 ఎంఏహెచ్ బ్యాటరీ, 150 వాట్ ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది.



**రియల్‌మీ 10 సిరీస్ :** ఈ ఫోన్‌లో మీడియాటెక్ హీలియో జీ99 ప్రాసెసర్‌ను ఉపయోగించారు. మిడ్-రేంజ్ సెగ్మెంట్‌లో విడుదల చేయనున్నారు. 4 జీబీ+64 జీబీ, 128 జీబీ, 8 జీబీ / 256 జీబీ వేరియంట్లలో లభించనుంది.



**శాంసంగ్ గెలాక్సీ ఎస్23 సిరీస్ :** శాంసంగ్ కంపెనీ ఎస్ సిరీస్‌లో కొత్త ఫ్లాగ్‌షిప్ ఫోన్‌ను మూడు వేరియంట్లలో తీసుకొస్తుంది. శాంసంగ్ గెలాక్సీ ఎస్23, ఎస్23 ప్లస్, ఎస్23 అల్ట్రా. ఫిబ్రవరి ఒకటో తేదీన ఈ ఫోన్ భారత మార్కెట్లోకి విడుదలకానుంది. ఈ ఫోన్లో స్నాప్‌డ్రాగన్ 8 జెన్ 2 ప్రాసెసర్ ఉపయోగించారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

## చిత్రం

"అమిగోస్‌లో విలన్‌లా నటించడం కొత్తగా అనిపించింది. కోవిడ్ టైమ్‌లో చిన్న నేను తెలుసుకున్నా, నా గత చిత్రాలు చూసుకొని నేను చేసిన తప్పులేంటన్నది తెలుసుకున్నా"

- కల్యాణ్‌రామ్





**30** కొరటాల శివ దర్శకత్వంలో వస్తున్న ఎన్టీఆర్ 30 సినిమాలో తమిళ స్టార్ హీరో విక్రమ్ నటిస్తున్నట్లు వార్త ఒకటి వర్గాల్లో చక్కర్లు కొడుతోంది.



### భిన్నమైన గెటప్పుల్లో నటించడమే ఇష్టం

తెరపై భిన్నమైన గెటప్పుల్లో కనిపించడమే తనకు ఇష్టమని చెబుతోంది కథానాయిక కృతిసనన్. "నా గత చిత్రం భేడియాలో డా.అనిక పాత్రలో ప్రేక్షకులకు నచ్చేలా కనిపించాను. అయితే, అయ్యో నువ్వు నటివి, ఎందుకు అందంగా కనిపించవని, మరికొందరు మీరు చూడటానికి చాలా అందంగా కనిపిస్తారు. మిమ్మల్ని మీరు ఎందుకిలా తక్కువ చేసుకుంటారు. తెరపైకి ఎందుకలా వెళ్లి జాబ్యతో వెళ్లారని ఇలా అడిగేవాళ్లు చాలా మంది ఉంటారు. నటీనటులు భిన్నంగా కనిపించడం ముఖ్యమని నేను భావిస్తున్నాను అని చెప్పింది. తెరపై ఎలా కనిపించినా నాకు సమస్య లేదు... భవిష్యత్తులో ఎలాంటి ప్రయోగాలు చేయడానికైనా సిద్ధమే అని చెప్పింది. నేను తెరపై కనిపించే విధానం గురించి నాకు ఎలాంటి అభద్రతాభావం లేదు. రాబోయే చిత్రంలో నేను ఇంకా ప్రత్యేకంగా కనిపించబోతున్నాను' అని చెప్పింది కృతి. ఇటీవల ఆమె నటించిన 'మిమీ'లోని పాత్రకు మంచి ప్రశంసలు దక్కాయి. ఇందులో సరోగేట్ తల్లిగా నటించి మెప్పించింది కృతి.



### "ది లైఫ్ ఆఫ్ ఎ లెజెండ్" పేరుతో శ్రీదేవి బయోగ్రఫీ

ప్రముఖ పబ్లిషర్లు, రచయిత ధీరజ్ కుమార్ శ్రీదేవి బయోగ్రఫీని "ది లైఫ్ ఆఫ్ ఎ లెజెండ్" పేరుతో రచించనున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది తన తొలి బయోగ్రఫీ అన్నారు. దీన్ని అంగీకరించినందుకు బోనీకపూర్‌కు, జాన్వీ, ఖుషీకపూర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ పుస్తకంపై బోనీకపూర్ ఆనందం వ్యక్తం చేశారు. "శ్రీదేవి ఒక అద్భుతం. ఆమెకు నటన అంటే ఎంతో ఇష్టం. స్క్రీన్‌పై ఆమె కనిపించినప్పుడు అభిమానుల నుంచి వచ్చే స్పందన చూసి సంతోషించేది. తన వ్యక్తిగత విషయాలను చాలా గోప్యంగా ఉంచేది. ధీరజ్ ఆమె జీవిత చరిత్రను పుస్తకంగా రాయడం మాకు ఆనందంగా ఉంది. ఎందుకంటే ఆయన్ని మా కుటుంబసభ్యుల్లో ఒకరిగా భావిస్తాం" అని అన్నారు.

## క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా రెండో టెస్ట్ మ్యాచ్ ఫిబ్రవరి 17 నుంచి జరగనుంది.




### ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ జూన్‌లో..

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ వేదిక ఖరారయ్యింది. ఈ ఏడాది జూన్ 7 నుంచి 11 వరకు ఓవల్ వేదికగా డబ్ల్యూటీసీ ఫైనల్ నిర్వహించనున్నట్లు ఐసీసీ బుధవారం తెలిపింది. వంద టెస్టులకు ఆతిథ్యమిచ్చిన చారిత్రక ఓవల్ మైదానంలో మెగా మ్యాచ్ జరగనుండగా.. జూన్ 12ను 'రిజర్వ్ డే'గా ప్రకటించారు. 2021లో తొలిసారి జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్లో టీమిండియాపై న్యూజిలాండ్ విజయం సాధించిన విషయం తెలిసిందే.

**నేటి మ్యాచ్‌లు**

సౌతాఫ్రికా ఉమెన్ x శ్రీలంక ఉమెన్
(రా.10.30 నుంచి)

# టెస్టుల్లోకి తెలుగు కుర్రాడు కేఎస్ భరత్ ఆరంగేట్రం

చాలాకాలం తర్వాత టెస్టుల్లోకి మరో తెలుగు కుర్రాడు కోన శ్రీకర్ భరత్ అరంగేట్రం చేశాడు. వైజాగ్‌కు చెందిన కేఎస్ భరత్ ఆస్ట్రేలియాతో తొలి టెస్టులోకి అడుగుపెట్టాడు. పుజారా చేతుల మీదుగా క్యాప్‌ను అందుకొన్నాడు. ఈ సందర్భంగా భరత్ మనసులోని మాటలను పంచుకొన్నాడు. ఈ వీడియోను బీసీసీఐ తన వెబ్‌సైట్‌లో పోస్టు చేసింది. "ఎదురు చూపులకు ఫలితం దక్కింది. భారత్ తరఫున ఆడటం చాలా ఆనందంగా ఉంది. ఇది కేవలం నా కల మాత్రమే కాదు. నాకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరూ కోరుకున్నారు. నా కుటుంబ సభ్యులు, నా భార్య, స్నేహితులు, కోచ్‌లు అందరూ నిలిచారు. వీరి మద్దతు లేకపోతే మాత్రం ఇంతవరకూ వచ్చి ఉండేవాడిని కాదు. మరీ ముఖ్యంగా కోచ్ జె.కృష్ణారావు గారికి ఆయన గమనించి తీర్చిదిద్దారు. బ్యాటింగ్, కీపింగ్ విభాగాల్లో మెలకువలు నేర్పారు. అయితే, ఫస్ట్‌క్లాస్ క్రికెట్ ఆడుతున్నప్పుడు జాతీయ జట్టుకు ఎంపిక అవుతానని అనుకోలేదు. నాలుగేళ్ల నుంచి ప్రదర్శన ఇస్తుండంతో ఇప్పుడు అవకాశం రావడం మాత్రం సంతోషంగా ఉంది. నా జీవితం ఏమీ రాకెట్ వేగంతో దూసుకురాలేదు. ఒక్కో మెట్టు ఎక్కుతూ రావడం జరిగింది. భారత్ - ఏ తరఫున ఆడేటప్పుడు కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో పరిచయం నాలో చాలా మార్పులు తెచ్చింది. ద్రవిడ్‌తో మాట్లాడిన ప్రతిసారి నా ఆటను మెరుగుపర్చుకుంటూ వచ్చా. 'నీ ఆటతీరును అలాగే ఆడు. ఎవరి కోసమో ఆడకు. నువ్వాడు క్రీజులోకి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి. మెప్పించ చేయగలిగే ఆటే చేయి. టెక్నిక్‌ను ఆటతీరులను సద్వినియోగం చేసుకో' అని ద్రవిడ్ చెప్పేవాడు. శ్రీకాంత్‌తో అలాగే ఆడేశా. దీంతో నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. ఇదే నా కెరీర్‌పై పెను ప్రభావం చూపింది" అని శ్రీకర్ వెల్లడించాడు.



చైతన్యరథం

# అదే జోరు.. అదే హోరు...



నారా లోకేష్ ప్రసంగించకుండా
మాటిమాటికీ అడ్డుతగులుతున్న
పోలీసులపై సంసిరెడ్డిపల్లె
గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం
చేశారు. తమ గ్రామంలో లోకేష్
ప్రసంగించకుండా అడ్డుతగలడం
ఏమిటంటూ పోలీసులను
నిలదీశారు.



రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి సైకోపాలనపై ప్రజలను చైతన్యవంతులను చేయడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 14వరోజు జిడి నెల్లూరు నియోజకవర్గం ఆత్మకూరు ముత్యాలమ్మ గుడి సమీపంలోని విడిది కేంద్రం నుంచి ప్రారంభమైంది. పాదయాత్ర ప్రారంభానికి ముందు సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమంలో అభిమానులను నిరాశపర్చకుండా క్యాంప్ సైట్ వద్ద సెల్ఫీలు దిగారు. అనంతరం పాదయాత్ర ప్రారంభించిన లోకేష్ ఆత్మకూరు ముత్యాలమ్మ గుడి లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుడ్ షెఫర్డ్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. దారిపొడవునా



యువనేతకు జనం నీరాజనాలు పలుకుతుండటంతో తాడేపల్లి ప్యాలెస్ లో పునాదులు కదిలిపోతున్నాయి. లోకేష్ పాదయాత్రను ఏదోవిధంగా అడ్డుకోవాలని సైకో రెడ్డి శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. ప్రతిరోజూ ఏదో ఒక ప్రాంతంలో కార్యకర్తలపైకి పోలీసులను ఉసిగొల్పి గొడవ సృష్టించడం పరిపాటిగా మారింది. యువనేత లోకేష్ సంసిరెడ్డిపల్లెలో ప్రజలనుద్దేశించి ప్రసంగించడానికి ప్రయత్నించిన సమయంలో డీఎస్పీ ప్రసాద్ నేతృత్వంలో వందమందికి పైగా పోలీసులు కార్యకర్తలను చుట్టుముట్టి దాడికి దిగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. లోకేష్



మాట్లాడేందుకు బాషా అనే కార్యకర్త మైక్ తీసుకొస్తుండగా, అతనిపై పోలీసులు గూండాలమాదిరిగా దాడిచేసి మైక్ లాక్కున్నారు. పాదయాత్రను అనుసరిస్తున్న వాలంటీర్లు, నాయకులపై కూడా పోలీసులు దౌర్జన్యానికి దిగి యుద్ధవాతావరణం సృష్టించారు. సభను ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించిన టీడీపీ వాణిజ్యవిభాగం నేత దూరపి రాకేష్ పై కేసు నమోదు చేయనున్నారు. చివరకు లోకేష్ స్టూల్ పై నిలబడి మాట్లాడేందుకు ప్రయత్నించగా, ఆ స్టూలును కూడా లాక్కునే ప్రయత్నం చేశారు. స్టూలుపైనే నిలబడి లోకేష్ కొద్దిసేపు అక్కడి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. పోలీసులకు రాజ్యాంగాన్ని చూపుతూ ఏ నిబంధన ప్రకారం తనను అడ్డుకుంటున్నారో



చెప్పాలని నిలదీశారు. పోలీసులు, టీడీపీ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా సంసిరెడ్డిపల్లి గ్రామస్తులు పోలీసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. లోకేష్ ను తమ గ్రామంలో మాట్లాడవద్దు అనడానికి పోలీసులకు ఏం హక్కు ఉందని నిలదీశారు. పోలీసుల వైఖరికి నిరసనగా రాజ్యాంగం పుస్తకం పట్టుకుని లోకేష్ నిరసన తెలిపారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కును హరించడానికి మీరెవరు అంటూ పోలీసులను నిలదీశారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహిస్తున్న యాత్రను ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించినందుకు యువనేత లోకేశ్‌పై నర్సింగరాయనిపేట పీఎస్‌లో పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అనుమతి లేకుండా



సభ నిర్వహించి పాదయాత్ర అనుమతులను ఉల్లంఘించారంటూ ఐపీసీ సెక్షన్ 188, 341, 290 రెడ్ విత్ 34 కింద కేసు నమోదు చేశారు. యువనేత పాదయాత్ర ప్రారంభమయ్యాక చిత్తూరు జిల్లాలో ఇప్పటివరకు లోకేశ్‌పై 3 కేసులు నమోదయ్యాయి. జగన్ ఓ పిరికివాడు... అందుకే ఖాకీలను బొమ్మలను అడ్డుపెట్టుకొని నా యాత్రను అడ్డుకోవాలని చూస్తున్నారని లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. రంగాపురం క్రాస్ వద్ద జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి జగన్, పోలీసుల వైఖరిపై యువనేత మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్న యువగళానికి సహకరిస్తే పాదయాత్ర... లేదంటే దండయాత్రేనని



వ్యక్తంచేశారు. తోలుకున్న ఆటో డబ్బులు డీజిల్, ఫైన్లకు సరిపోతున్నాయి

**-టి.రామరాజు, ఆటో డ్రైవర్, ముత్యాలూరు**

ఆటో తోలుకుంటే రోజుకు రూ.500 వస్తాయి. రోడ్లు సరిగా లేక డీజిల్ ఎక్కువ తాగడం వల్ల రూ.300 డీజిల్ ఖర్చు అవుతోంది. రోజంతా కష్టపడితే రూ.200 మిగులుతాయి. పోలీసుల కంట్లో పడితే అన్ని పత్రాలున్నా ఏదో ఒకసాకుతో ఫైన్లు వేస్తున్నారు. ఆటో వాళ్లకు వేసే చలానాలు పోలీసుల ఫైన్లు కట్టడానికి సరిపోవడం లేదు. నెలకు కిస్తీకి ఏడు వేలు కట్టాలి.



నెలమొత్తం తిప్పితే రూ.6 వేలు మిగులుతున్నాయి. డీజిల్ ధర ఎక్కువగా ఉంది. తమిళనాడు బార్డర్ కు వెళ్లినప్పుడు తక్కువగా వస్తుందని అక్కడ ఒకోసారి ట్యాంకు నింపుకుని వస్తాం.

**చెరకుసాగులో మూడేళ్లుగా నష్టాలే**

**-కె.రమేష్, చెరకురైతు, బాల్కోకొత్తూరు**

చెరకు సాగుకు ఎకరాకు రూ.50 వేలు పెట్టుబడి అవుతుంది. బెల్లం ధరలు బాగా తగ్గాయి. గతంలో కేజీ రూ.40 ఉన్న ధర ఇప్పుడు రూ.25కు పడిపోయింది. కూలీ ఖర్చులు కూడా రావడం లేదు. కూలీ పోతును



మిగులుతుందని మా ఇంట్లో వాళ్లమే వచ్చి చెరకు నరుకుతున్నాం. అయినా మిగలడం లేదు. ప్రభుత్వం చెరకు రైతులను ఆదుకోవడం లేదు.